



ఏపీటీడీసీలో మాయాజాలం

- సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు
- రూ.30 లక్షలకు పైగా అవినీతి

- 7లో..

ఏపీటీడీసీలో మాయాజాలం చోటుచేసుకుంది. గుజరాత్ నుంచి సెకండ్ హ్యాండ్ బోట్లు కొనుగోలు చేసి కొందరు అధికారులు అవినీతికి పాల్పడ్డారు. బోటింగ్ విభాగ అధికారి కనుసన్నల్లో గుజరాత్‌లో వాడేసి మూలనపెట్టిన మూడు మీడియం బోట్లను, రెండు సీ లైఫ్ బోట్లను కొనుగోలు చేసి జేబులు నింపుకొన్నారు. విచారణ జరిపించాల్సిన ఉన్నతాధికారులు గుట్టుగా బిల్లు చెల్లింపులు చేయటం వెనుక భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వస్తున్నాయి.

నేడు జిల్లాకు చంద్రబాబు

పామర్రు, ఉయ్యూరులో బహిరంగ సభలు **టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల విస్తృత ఏర్పాట్లు**

మచిలీపట్నం/పామర్రు/ఉయ్యూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నుంచి ఆయన హెలీకాప్టర్‌లో బయల్దేరి పామర్రు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద మధ్యాహ్నం 2.35 గంటలకు దిగుతారు. అనంతరం బస్సు ద్వారా నాలుగు రోడ్ల కూడలి వరకు రోడ్ షో నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు పామర్రు సెంటర్ సమీపంలో జరిగే ప్రజాగళం సభలో ప్రసంగిస్తారు. అలాగే, కూటమి నేతలకు దిశానిర్దేశం చేస్తారని సమాచారం. సాయంత్రం 4.40 గంటలకు పామర్రు నుంచి రోడ్డుమార్గం ద్వారా బయల్దేరి 5.45 గంటలకు ఉయ్యూరు మార్కెట్ సెంటరుకు చేరుకుంటారు. సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు ఉయ్యూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లా పర్యటనకు వస్తుండటంతో పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాల టీడీపీ అభ్యర్థులు వర్ల కుమార్‌రాజా, బోడె ప్రసాద్ పెద్దఎత్తున జనసమీకరణ చేస్తున్నారు. చంద్రబాబు సభలు విజయవంతం చేసేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ మండల, గ్రామస్థాయి నాయకుల సహకారంతో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజులుగా ఆటోల్లో ప్రచారం చేస్తున్నారు.



పామర్రులో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న టీడీపీ నేతలు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

ఓటర్ల జాబితాలో తప్పులను సవరిస్తాం..

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఓటర్ల జాబితాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం ఇంకా 3,078 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. జిల్లా కలెక్టర్లు, జేసీలు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా శనివారం ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జేసీ గీతాంజలి శర్మ, ఎస్పీ అద్నాన్‌నయీం అస్మి, ఆర్వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి సంబంధించి జిల్లాలో తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.కోటి37లక్షల వరకూ పట్టుకుని, 79 కేసులు నమోదు చేశామన్నారు. వీటిలో 21 కేసులను పరిష్కరించామని, 43 కేసులు విచారణలో ఉన్నాయని, 15 కేసులు పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లఘించిన 17 మంది వలంటీర్లను, ఆరుగురు కాంట్రాక్ట్ ఉద్యోగులను విధుల నుంచి తొలగించామని చెప్పారు. సీ-విజల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 483 ఫిర్యాదులు అందగా, వాటిలో 193 సరైనవి కానట్లుగా గుర్తించామన్నారు. 290 ఫిర్యాదులపై విచారణ చేసి, 257 ఫిర్యాదులపై వంద నిమిషాల వ్యవధిలోనే తగు చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్పీ అద్నాన్‌నయీం అస్మి మట్లాడుతూ జిల్లా సరిహద్దుల వెంబడి 15 చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి నిఘా ఉంచామన్నారు. ఇప్పటి వరకు రూ.4.48 కోట్ల విలువైన మద్యం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. సీజర్ మేనేజ్‌మెంట్ ద్వారా రూ.1.78 కోట్ల విలువైన మద్యం, నగదు, డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. 223 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో మూడు కంపెనీల సీఆర్పీఎఫ్ బలగాలు అందుబాటులో ఉన్నాయని, మరో 12 కేంద్ర బలగాలు రావాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

కృష్ణా యూనివర్సిటీలో ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఆయా నియోజకవర్గాలవారీగా స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు, అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రాల వరకు ఈవీఎంలను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల్లో పటిష్ట భద్రత తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

15 నుంచి చేపల వేట నిషేధం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 6 : వేసవిలో సముద్రంలో మత్స్య సంపద పెరిగే తరుణాన్నిదృష్టిలో ఉంచుకుని ఈ నెల 15 నుంచి చేపల వేటను నిషేధిస్తున్నట్లు జిల్లా మత్స్య శాఖాధికారి శివ సామ్రాజ్యం తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు వేట నిషేధ సమయం ఉంటుం దన్నారు. యాంత్రిక పడవలు, మెకనైజ్డ్ బోట్లు, మోటారు బోట్ల ద్వారా జరిగే చేపల వేటను నిషేధి స్తున్నట్టు తెలిపారు. సంతానోత్పత్తికాలంలో తల్లి చేపలు, రొయ్యలను రక్షించడం కోసం, సంతానోత్పత్తి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఈ నిషేధం విధిస్తున్నట్టు తెలిపారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బోట్లు, మత్స్య సంపదను స్వాధీనం చేసుకుని జరిమానా విధిస్తామ న్నారు. నిషేధం అమలయ్యేందుకు కోస్ట్‌గార్డు, మత్స్యశాఖ, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, రెవెన్యూ అధికారులు గస్తీ తిరుగుతారని ఆమె చెప్పారు.

- శుక్రవారం.. మచిలీపట్నంలోని పరాసుపేట సెంటరులో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వారిని గంజాయి సేవించిన ఓ యువకుడు చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో అడ్డగించాడు. వారితో వాగ్వాదం పెట్టుకుని నగదు ఇవ్వాలని గొడవ చేశాడు. వీరి మధ్య వాదన జరుగుతున్న సమయంలోనే బ్లేడ్‌తో దాడి చేసేందుకు యత్నించాడు. పెనుగులాట జరుగుతుండగానే ద్విచక్రవాహనంపై ఉన్న మహిళ చేతిలోని సెల్‌ఫోన్‌ను లాక్కుని పరారయ్యాడు.
- శనివారం.. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని అడ్డగించిన యువకుడు బ్లేడ్‌తో దాడిచేసే ప్రయత్నం చేసి, మహిళ వద్ద ఉన్న బంగారు నగలను లాక్కుని వెళ్లిపోయాడు.
- మచిలీపట్నానికి చెందిన ఓ యువకుడు ఇటీవల గంజాయి మత్తులో పోతేపల్లిలోని ఓ ఇంటి ఆవరణలో ఉన్న బైక్ వద్ద తిరుగుతుండగా, స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించే ప్రయత్నం చేశారు. గంజాయి మత్తులో ఉన్న ఆ యువకుడు పెనుగులాటలో కిందపడి అందుబాటులో ఉన్న నాపరాయితో తలను పగలకొట్టుకునే ప్రయత్నం చేశాడు. దీంతో స్థానికులు భయపడి యువకుడిని వదిలేశారు. ఈ యువకుడు చేసిన వీరంగం వీడియో పోలీసుల వద్ద ఉన్నా ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది.
- నవీన్‌మిట్టల్ కాలనీకి చెందిన వ్యక్తి తరచూ దొంగతనాలకు పాల్పడుతుంటాడు. ఇప్పటికే అతనిపై 12 కేసులు నమోదై ఉన్నాయి. ఇతను కూడా గంజాయికి బానిసే. 15 రోజుల క్రితమే జైలు నుంచి బయటకు వచ్చి మరో దొంగతనానికి పాల్పడి శ్రీకాళహస్తికి పారిపోయాడు. పోలీసులు అతడి ఆచూకీ కనుగుని పట్టుకొచ్చారు. గంజాయి మత్తులో ఏదేదో చేసుకుంటానని పోలీసులను బెదిరించడంతో అతను చేసిన దొంగతనం కేసులో సొత్తు రికవరీ చేయకుండానే జైలుకు తరలించారు.

..ఇలా వరుస సంఘటనలతో బందరు.. చోరులకు నిలయంగా మారింది. ఓవైపు గంజాయి బ్యాచ్.. మరోవైపు చైన్‌స్నాచ్.. ఇంకోవైపు బ్లేడ్‌బ్యాచ్.. యథేచ్ఛగా తిరుగుతున్నా పోలీసులు ఏం చేయలేని సందిగ్ధంలో పడ్డారు. బైకులకు అడ్డుపడటం, డబ్బు డిమాండ్ చేయడం, ఇవ్వకపోతే నగలు, సెల్‌ఫోన్ లాక్కెళ్లడం, స్థానికులు అడ్డుపడితే వారికి వారే ఉన్మాదుల్లా మారి బ్లేడ్‌తో కోసేసుకోవడంతో బందరులో భయాందోళన పరిస్థితులు ఏర్పడ్డాయి.

చోరు బందరు..!

మచిలీపట్నంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల వీరంగం

వరుస దాడులతో స్థానికుల్లో భయాందోళన

- గంజాయి సేవించి ద్విచక్ర వాహనాలకు అడ్డు
- డబ్బు డిమాండ్.. లేదంటే నగలు లాక్కుని పరార్
- అడ్డుకుంటే బ్లేడ్‌తో కోసుకుని బీభత్సం
- పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లినా ఇదే పరిస్థితి

భయపడిపోతున్న పోలీసులు, నగరవాసులు



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లా కేంద్రమైన మచిలీపట్నంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ గంజాయి బ్యాచ్ విరుచుకుపడుతోంది. గంజాయి మత్తులో నగదు, విలువైన వస్తువులను దోచుకునేందుకు తెగబడుతోంది. దొంగతనాలు, దారి దోపిడీలకు పాల్పడుతోంది. అడిగింది ఇవ్వకుంటే బ్లేడ్‌లతో దాడి చేస్తోంది. ఎవరైనా పట్టుకుంటే తమ శరీరంపై ఎక్కడపడితే అక్కడ కోసుకోవడమో లేక ఎదుటి వ్యక్తులపై దాడికి పాల్పడటమో చేస్తున్నారు. నానాటికీ పెరుగుతున్న ఈ దాడులతో బందరువాసులు భయపడిపోతున్నారు. శుక్ర, శనివారాల్లో జరిగిన ఘటనలు మరింత భయాందోళనను పెంచాయి. పోలీసులు మాత్రం ఈ రెండు ఘటనలు తమ దృష్టికి రాలేదంటున్నారు. దీంతో బాధితులే సీసీ ఫుటేజీలను సేకరించుకునే పనిలో పడ్డారు.

ద్విచక్రవాహనాల చోరీ

మచిలీపట్నంలో గంజాయి బ్యాచ్ ఖరీదైన బుల్లెట్లను చోరీచేసే పనిలో పడింది. 10 రోజుల వ్యవధిలో మచిలీపట్నంలో మూడు బుల్లెట్లు అపహరణకు గురైనట్టుగా ఫిర్యాదులు అందినట్టు పోలీసులే చెబుతున్నారు. గంజాయి మత్తులో ఉన్న యువత ఖరీదైన బుల్లెట్లపై కన్నేసి వాటిని నర్సీపట్నం, అరకు, పాడేరు, మారేడుమిల్లి తదితర ప్రాంతాలకు తరలించి విక్రయించేస్తున్నట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఆ ప్రాంతాల్లో గంజాయిని విక్రయించేవారు బుల్లెట్లను కొనుగోలుచేసి కొంత నగదును, గంజాయిని అప్పగిస్తున్నట్లుగా పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

పోలీస్ స్టేషన్‌లోనే బ్లేడ్‌తో దాడి

గంజాయికి అలవాటుపడిన ఓ యువకుడు ఇటీవల బంటుమిల్లి మండలం అర్తమూరులో బైక్ దొంగిలించే ప్రయత్నం చేశాడు. స్థానికులు గమనించి అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీంతో ఆ చోరుడు అప్పటికే తన నోట్లో ఉంచుకున్న బ్లేడ్ ముక్కతో రక్తం కారేలా తనంతట తానే గాయాలు చేసుకున్నాడు. పోలీస్ స్టేషన్‌లోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు బెంబేలెత్తిపోయారు. వెంటనే యువకుడి తల్లిని పిలిపించి, అతన్ని అప్పగించినట్టుగా ఫొటోలు తీసుకుని పంపేశారు. ఈ ఘటన పోలీసు వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది. గంజాయి మత్తులో ఉన్న యువకులను పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించేలోపే బ్లేడ్‌లతో వారంతటవారే కోసేసుకుంటున్నారు.

పోలీసులు బిజీగా ఉండటంతో..

పోలీసులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండటంతో గంజాయి బ్యాచ్ తమదైన శైలిలో చెలరేగిపోతోంది. మత్తులో.. సంబంధం లేని వ్యక్తులతో గొడవలకు దిగుతోంది. గంజాయి సేవించి అల్లర్లు చేసే వారిలో 22 ఏళ్లలోపే యువకులే అధికంగా ఉన్నారని, మత్తులో వారేం చేస్తున్నారో తెలియని స్థితిలో ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు. చిలకలపూడిలో గంజాయి సేవించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నామంటున్నారు. ఎన్నికల సమయంలోనైనా గంజాయి విక్రయాలు, తరలింపుపై పోలీసులు పటిష్ట నిఘా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

ఆవేశం.. సమావేశం..!

అనుమతులు లేకుండా వైసీపీ బ్రాహ్మణ సమావేశం

అధికార పార్టీ అనే అహం.. అధికారం చేతిలో ఉందనే బెంపరితనం.. వైసీపీ పరువుతీసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా.. తమనెవరూ అడ్డుకోలేరన్న ఆలోచనతో తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా శనివారం ఏర్పాటుచేసిన బ్రాహ్మణ సామాజికవర్గ ఆత్మీయ సమావేశాన్ని మోడల్ కోడ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసులు అడ్డుకున్నారు. సమావేశానికి హాజరై ఓట్లు రాబట్టే ప్రయత్నం చేయాలన్న ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కోన రఘుపతిని గేటు వద్దే అడ్డుకుని వెనక్కి పంపేశారు. అనుమతి లేని సమావేశానికి ఆహ్వానం ఎందుకని రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన బ్రాహ్మణులు భోజనం చేసి వెనుదిరిగారు.

- ఎన్నికల కోడ్ ఉండటంతో పోలీసుల అడ్డు
- బ్రాహ్మణ ఓట్లను రాబట్టే అధికార పార్టీ కుట్ర భగ్నం
- అనుమతులు లేకుండా కుదరదన్న పోలీసులు
- తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉద్రిక్తత
- మల్లాది విష్ణు, కోన రఘుపతి అడ్డగింపు
- నిర్వాహకుల తీరుపై బ్రాహ్మణుల ఆగ్రహం
- అనుమతి లేకుండా ఎందుకు పిలిచారని ఫైర్
- మధ్యాహ్న భోజనాల అనంతరం జంప్



నిర్వాహకులతో మాట్లాడుతున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి ప్రమణ్‌కుమార్

(విజయవాడ-ఆంధ్రజ్యోతి/వన్‌టౌన్) : ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజికవర్గ ఓటర్లను ఆకర్షించేందుకు వైసీపీ పెద్దలు 15 రోజులుగా తెగ కసరత్తు చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు దేవదాయ శాఖ సలహాదారు జె.శ్రీకాంత్, కౌతా చారిటబుల్ ట్రస్టుకు చెందిన కౌతా సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ కార్యక్రమాన్ని నిర్వహించాలని తలపెట్టారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అనుమతి తీసుకుని బ్రాహ్మణ సామాజికవర్గ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. అన్ని జిల్లాల్లో అధికార పార్టీ మద్దతుదారులుగా ఉన్న బ్రాహ్మణ సామాజికవర్గాల వారిని ఆహ్వానించారు. ఫోన్ల ద్వారా, మెసేజ్‌ల ద్వారా కార్యక్రమానికి తప్పకుండా రావాలని, పలు కీలక నిర్ణయాలు ఉంటాయని, ఎన్నికల్లో బ్రాహ్మణుల ఓటింగ్ ముఖ్యమని చెబుతూ ఊదరగొట్టారు.

పోలీసుల అడ్డు.. వెనుదిరిగిన మల్లాది, కోన

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ఉదయం సమావేశానికి రంగం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి బ్రాహ్మణ సామాజికవర్గ నాయకులు, కార్యకర్తలు, ఆహ్వానితులందరూ నగరానికి వచ్చారు. ముఖ్య అతిథులుగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు, బాపట్ల సిటింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ సిటింగ్ ఎంపీ కేశినేని నాని, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులను ఆహ్వానించారు. తొలుత శనివారం ఉదయమే మల్లాది విష్ణు, కోన రఘుపతి కళాక్షేత్రానికి వచ్చారు. అయితే, అప్పటికే అక్కడ మోహరించి ఉన్న మోడల్ కోడ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ హెడ్ ప్రమణ్‌కుమార్, సిబ్బంది, గవర్నరుపేట పోలీస్ స్టేషన్ సీఐ డీవీ రమణ, ఆయన సిబ్బంది వారిద్దరినీ నిలువరించారు. అధికార పార్టీ వారు కావడంతో విష్ణు, రఘుపతి కొంచెం దూకుడుగా వ్యవహరించి వేదికపైకి వెళ్తామని, వచ్చిన వారికి సందేశమిస్తామన్నారు. కానీ, ఇటు పోలీసులు, మోడల్ కోడ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు ససేమిరా అన్నారు. సమావేశానికి ఎటువంటి అనుమతులు లేవని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి పరిస్థితుల్లోనూ సమావేశానికి అనుమతించే వీల్లేదని చెప్పారు. కాదని వెళ్తే ఫొటోలు తీసుకుని తాము చేయాల్సింది చేస్తామని హెచ్చరించారు. దీంతో నాయకులు కాసేపటి తర్వాత వెనుదిరిగి వెళ్లిపోయారు. మరోపక్క వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేశారు.

సెంట్రల్‌లో చిచ్చు

సెంట్రల్ నియోజకవర్గంలో బ్రాహ్మణ సామాజికవర్గం ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి నుంచి ప్రస్తుతం వెలంపల్లి శ్రీనివాసరావు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలోనే బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు ఏర్పాట్లు జరిగాయి. మరోవైపు సెంట్రల్ సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మల్లాది విష్ణు బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందినవారే. గతంలో ఆయన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా చేశారు. కానీ, ఆయనకు బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు విషయాన్ని చివరి వరకు తెలియజేయలేదు. దీంతో ఆయన మనస్తాపానికి గురై కార్యక్రమానికి దూరంగా ఉండాలని భావించారు. మల్లాది అలకబూనిన విషయం తెలియడంతో వెలంపల్లి అప్రమత్తమయ్యారు. వెంటనే తాడేపల్లి పెద్దలకు సమాచారం చేరవేశారు. దీంతో సజ్జల జోక్యం చేసుకుని మల్లాదిని పిలిపించి మాట్లాడటంతో ఆయన శనివారం కార్యక్రమం వద్దకు వచ్చారు. మొత్తానికి బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం జరగకపోయినా మల్లాది, వెలంపల్లి నడుమ ఉన్న దూరాన్ని బట్టబయలు చేసింది.

అందరినీ వెళ్లిపోవాలని అధికారులు సూచించడంతో నిర్వాహకులు.. పెద్దఎత్తున భోజనాలు ఏర్పాటు చేసుకున్నామని, వృథా అయిపోతాయని, అనవసరంగా రోడ్డు మీద పడేయాల్సి వస్తుందని కోరడంతో అధికారులు అనుమతినిచ్చారు. భోజనాల వరకు త్వరగా ముగించి వెళ్లిపోవాలని ఆదేశించారు. భోజనాలు చేసిన అనంతరం మొత్తం కళాక్షేత్రాన్ని ఖాళీ చేయించేంత వరకు పోలీసులు, అధికారులు అక్కడే ఉండి సౌత్ ఏసీపీ రత్నంరాజు ఆధ్వర్యంలో హాలుకు తాళాలు వేసి వెనుదిరిగారు. సమావేశానికి వచ్చినవారు నిర్వాహకుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పదిరోజుల నుంచి మెసేజ్‌లు, ఫోన్లు చేసి సమావేశం ఉంటుందని పిలుస్తున్నవారు ముందుగా తగిన అనుమతులు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

తాగునీటి సమస్యకు కొడాలి నానీయే బాధ్యుడు

- గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము

అవనిగడ్డలో జనసేన జెండా ఎగరేద్దాం

- మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

- 7లో..



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) : 6-25 (ఆది)

సహర్ (ఉదయం) : 4-37 (సోమ)

బందరులో పేర్ని నాని దుకాణం బంద్: బండి

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 6 : మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం జనసేన అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి ఎన్నికల రణరంగంలోకి దిగడంతో పేర్ని నాని దుకాణం బంద్ అయిపోయిందని మచిలీపట్నం జనసేన అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బండి రామకృష్ణ అన్నారు. శనివారం రాత్రి మచిలీపట్నం జనసేన అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో బండి రామకృష్ణ మాట్లాడారు. జనసేన, టీడీపీ, బీజేపీల ఉమ్మడి అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరికి ఎక్కడికి వెళ్లినా అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. వల్లభనేని బాలశౌరి ర్యాలీ చూసి వైసీపీ శ్రేణులలో వణుకుపుడుతోందన్నారు. వల్లభనేని బాలశౌరి, టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్రల విజయం తథ్యమన్నారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమీర్, ప్రసాద్, సాయి కృష్ణ, హర్ష, నూకల గణేష్, పృధ్వి, వడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

చిట్టి పిళ్లారయ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చనలు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 6 : స్థానిక బుట్టాయిపేటలో ఉన్న చిట్టి పిళ్లారయ్య స్వామి దేవాలయంలో వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. శనివారం గణపతిపూజ, సహస్ర కలశ క్షీరాభిషేకం, లక్ష్మీగణపతి హోమం, లక్షమోదక మహాపూర్ణాహుతి, పుష్ప యాగ వైభవ ఉత్సవం కార్యక్రమాలు జరిగాయి. సీతారామ కళ్యాణం జరిపారు. వేదపండితుడు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం జరిగాయి.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	155, 164, 175
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.03

తొలగిన వలంటీర్ల ముసుగు

● జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా రాజీనామాలు



రాజీనామాలు చూపుతున్న వలంటీర్లు

కూచిపూడి, ఏప్రిల్ 6 : వలంటీర్ల ముసుగులు తొలగిపోయాయి. జగన్మోహన్‌రెడ్డికి మద్దతునిస్తున్నట్లు బాహాటంగానే తేల్చి చెప్పారు. తాజాగా పెద్దముత్తేవిలో శనివారం 21 మంది వలంటీర్లు సచివాలయ కార్యదర్శి నరసింహారావుకు తమ రాజీనామా పత్రాలు అందజేశారు. కాజకు చెందిన మరో 30 మంది రాజీనామా ప్రతాలు అందించేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లగా, ఆయన అందుబాటులో లేరు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నామని, పామర్రు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్ కుమార్ విజయానికి కృషి చేస్తామని వలంటీర్లు తమ రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

భూములను ఈనాం నుంచి తొలగించండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న మెరకగూడెం రైతులు

మెరకగూడెం రైతుల వినతి

గుడివాడ రూరల్, ఏప్రిల్ 6: గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామ పరిధిలోని మెరకగూడెంలోని 150 ఎకరాల పొలం మెరకగూడెం గ్రామం మొత్తం ఈనాం భూముల కింద నమోదు కావటం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటిని సరి చేయాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయరావుకు వినతిపత్రం అందజేశారు. 150 ఎకరాలకు 105 మంది రైతులు ఉన్నామని, 70 మంది రైతులు మెరకగూడెంలో జీవిస్తున్నామని, తరతరాలుగా ఆ పొలాలను నమ్ముకుని జీవిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులు మాకు మంచి చేయబోయి చెడు చేశారన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు చేసిన తప్పిదాలను సరి చేసుకుని తమ గ్రామాలను, పొలాలను ఈనాం నుంచి తొలగించాలని కోరారు. అవసరమైతే తమ హక్కుల కోసం కలెక్టరేట్ ముందు ధర్నా చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాము అనేక కష్టాలు పడుతున్నామన్నారు. మెరకగూడెంలోని రైతులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పన బాధ్యత తీసుకుంటా!

● గుడివాడ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము




గుడ్లవల్లేరులో బాబు ష్యూరిటీలో నేతలు, కార్యకర్తలు, టీడీపీలో చేరిన కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కొల్లు రవీంద్ర

గుడ్లవల్లేరు: గుడివాడ నియోజకవర్గంలో యువత ఉపాధి లేక ఇబంది పడుతున్నారని, వారి భవిష్యత్, ఉద్యోగ కల్పన బాధ్యత తాను తీసుకొంటానని గుడివాడ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ప్రజలకు హామీ ఇచ్చారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శనివారం సాయంత్రం గుడ్లవల్లేరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలంటే ప్రజలకు మంచి పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం మూడిటినీ సమపాళ్ళలో చేయాలని అలా చేయాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని అందుకే ప్రజల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద కొసరాజు వెంకటాద్రి చౌదరి(డాక్టర్ బాబు) విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రారంభించారు. నాయిబ్రాహ్మణ కాలనీ నుంచి ఇంటింటికీ రాము తిరిగి సూపర్ సిక్స్ హామీల కరపత్రాన్ని ఇచ్చి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. నెహ్రూ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదికి పైగా కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి రాము సమక్షంలో చేరారు. వారికి టీడీపీ కండువా వేసి రాము, రావి, కొసరాజులు ఆహ్వానించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు వల్లభనేని బాబూరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జంగం మోహనరావు, వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, కొడాలి రామరాజు,సాయిన పుష్పావతి, బీజేపీ నేతలు దావులూరి సురేంద్రబాబు, జనసేన నేతలు బుల్లా కింగ్, శేషవేణి పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రూపురేఖలు మార్చేస్తాం

మచిలీపట్నం టౌన్ : వైసీపీ నేతల అవినీతి అక్రమాలతో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఉమ్మడి అభ్యర్థులు అధికారంలోకి వస్తే రూపురేఖలు మార్చేస్తామని మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం రాత్రి 3వ డివిజన్‌లోని వలందపాలెం పెయింటర్స్ కాలనీలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో పలువురు సీనియర్ కార్యకర్తలు, నేతలు, యువకులు టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు కొల్లు రవీంద్ర, టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్‌లు పార్టీ కండువాలు కప్పి ప్రతిజ్ఞ చేయించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఉమ్మడి అభ్యర్థులను అధికారంలోకి తీసుకుని వస్తే మచిలీపట్నంను రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామనారు. మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, టీడీపీ నగర కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, జనసేన నాయకులు మాదివాడ రాము, కొరియర్ శ్రీను, నాయకులు మోతుకూరి ఆంజనేయులు, సింగ్, శేఖర్, రాము, పొన్నూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం

మచిలీపట్నం టౌన్: వైసీపీ ఐదేళ్ల పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యమైందని, బ్రాహ్మణులు వైసీపీ నాయకుల మాయలో పడవద్దని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి రామకృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్రీయ బ్రాహ్మణ కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికార వైసీపీ విజయవాడలో బ్రాహ్మణులతో పెట్టిన సమావేశం హాస్యాస్పదమైందన్నారు. బ్రాహ్మణ సాధికారిక జిల్లా కన్వీనర్ పి.వి. ఫణికుమార్ మాట్లాడుతూ, బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రుణాలు ఇచ్చే సదుపాయాన్ని చంద్రబాబు కల్పించారన్నారు. బీజేపీ నేతలు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, నాగలింగం అయోధ్యరామయ్య పాల్గొన్నారు.

ప్రజాగళం యాత్ర విజయవంతం చేయాలి

కూచిపూడి: టీడీపీ అధినేత చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం యాత్ర విజయవంతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ యాత్ర పామర్రు చేరుకుంటున్న సందర్భంగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతానికి కృషి చేయాలని మొవ్వ మండల టీడీపీ తీర్మానించింది. ఈ మేరకు శనివారం మొవ్వలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. యాత్ర విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పార్టీ నేతలు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాసు, తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చోరంపూడిలో కాగిత శిరీష ప్రచారం

బంటుమిల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ సతీమణి కాగిత శిరీష చోరంపూడి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధం చేస్తానని మాటతప్పి, మడం తిప్పి వీధి వీధిన మద్యం దుకాణాలు జోరుగా పెంచి మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కాగిత కృష్ణప్రసాద్‌ను, గ్లాసు గుర్తుపై ఓటు వేసి బాలశౌరిని గెలిపించాలని కోరారు. కూనపరెడ్డి వీరబాబు, బొర్రా కాశీ, గోపాలకృష్ణ, టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో ఇఫ్తార్ విందు

పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని మసీదులో శనివారం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. టీడీపీ పామర్రు ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. మండలాధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, గొరిపర్తి రవికుమార్, షేక్ బాజీ, షేక్ బాబ్జి, సర్దార్ నజీర్, సమీర్, నేతలు పాల్గొన్నారు.





ప్రజాగళం యాత్ర విజయవంతంపై చర్చిస్తున్న టీడీపీ నేతలు, కాగిత శిరీషను దీవిస్తున్న ఓటర్లు, ఇఫ్తార్ విందులో వర్ల కుమార్ రాజా

వైభవంగా ప్రారంభమైన గంగానమ్మ గ్రామోత్సవం

కోడూరు, ఏప్రిల్ 6 : కోడూరు గ్రామంలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి గ్రామోత్సవం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ నెల 10న అమ్మవారి ప్రధాన ఆలయం 49వ జాతర మహోత్సవం సందర్భంగా శనివారం అమ్మవారి గ్రామోత్సవం ప్రారంభించారు. ఈ రోజు నుంచి ఐదు రోజులపాటు కోడూరు, ఇస్మాయిలుబేగ్ పేట, కృష్ణాపురం, నరసింహాపురం, దింటిమెరక, వేటపాలెం, స్వతంత్రపురం గ్రామాల్లో అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరి శ్రీనివాస శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి పుట్టింటి వారైన కంచర్లపల్లి వంశీకులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారె ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. అనంతరం కోడూరు పోలీస్ స్టేషన్‌కు అమ్మవారి ఊరేగింపుగా వెళ్లారు. అవనిగడ్డ సీఐ త్రినాథ్ దంపతులచే అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం ప్రారంభమైంది. ఈ నెల 10న అమ్మవారి ఆలయ ప్రధాన జాతర నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త కోట యుగంధర్ రావు తెలిపారు. ఎస్ఐ శిరీష, పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కారు డ్రైవర్ మృతి

పెడన, ఏప్రిల్ 6: చికిత్స పొందుతూ కారు డ్రైవర్ రుద్రాక్షుల బాలాజీ (34) శుక్రవారం రాత్రి బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. స్థానిక రామలక్ష్మీ వీవర్స్ కాలనీకి చెందిన బాలాజీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా గత నెల 29న పురుగుమందు తాగాడు. అతనిని చికిత్స నిమిత్తం బందరు ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స తరువాత ఈనెల 2న ఇంటికి తీసుకువచ్చారు. ఇంట్లో తీవ్ర అస్వస్థతకు గురైన బాలాజీని ఈనెల 4న బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూనే శుక్రవారం రాత్రి మృతిచెందాడు. ఎస్ఐ సూర్యశ్రీనివాస్ అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సొసైటీ కార్యదర్శి ముమ్మారెడ్డి మృతి

నాగాయలంక:స్థానిక భావదేవరపల్లి విశ్రాంత సహకార పరపతి సంఘం సొసైటీ కార్యదర్శి ముమ్మారెడ్డి రాధాకృష్ణారావు శనివారం హఠాన్మరణం చెందారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, భావదేవరపల్లి గ్రామ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ ఆయన మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. గత 50 సంవత్సరాలుగా మండలి కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా ఉన్న ఆయన మరణం తీరని లోటన్నారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.

నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్: ఏడీఈ

కంకిపాడు, ఏప్రిల్ 6 : విద్యుత్ వినియోగం పెరిగినా బ్రేక్‌డౌన్ లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న ఏడీఈ ఎం. పూర్ణచంద్రరావు తెలిపారు. మండలంలోని ప్రొద్దుటూరు, ఈడుపుగల్లు సబ్‌స్టేషన్లను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, కంకిపాడు మండలంలోని వివిధ సబ్‌స్టేషన్ల పరిధిలో పర్యటం చటం జరిగిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సుమారు 30 శాతం వినియోగం పెరిగిందన్నారు. మండలంలో కొత్త సబ్‌స్టేషన్‌తో పాటు మూడు కొత్త ఫీడర్లు, మద్దూరులో కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ టి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	155, 164, 175
చికెన్ విత్ స్కిన్	300
చికెన్ స్కిన్‌లెస్	310

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.03

ఉపాధి కూలి రూ.600 ఇవ్వాలి


ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న కీర్తి

చినఓగిరాల(ఉయ్యూరు), ఏప్రిల్ 6 : ఉపాధి కూలీ రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు బి. కీర్తి డిమాండ్ చేశారు. చినఓగిరాలలో ఉపాధిహామీ పథకం కార్మికులను శనివారం కలుసుకుని సమస్యల అడిగి తెలుసుకున్నారు. గతఏడాది చేసిన పనులకు సంబంధించి వేతనాలు పెండింగ్ ఉన్నాయని, పనిముట్లు సరఫరా చేయడం లేదని కార్మికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ, ఎండలు మండుతున్న పరిస్థితుల్లో పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు, మజ్జిగ వంటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

జంక్షన్‌లో నేడు మెగా వైద్యశిబిరం

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 6: స్థానిక కాకాని కల్యాణ మండపంలో ఆదివారం పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ హెల్త్ ఫౌండేషన్, విజయవాడ ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రమేష్ హాస్పిటల్ సీజీఎం కోనేరు కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటలు వరకు నిర్వహించే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అధికారుల నిర్లక్ష్యం- రైతులకు శాపం

- ముళ్లపొదలు, చెత్తాచెదారంతో పూడుకుపోయిన కాకులపాడు ఛానల్
- తొమ్మిది గ్రామాలకు అందని సాగు, తాగునీరు ..
- రైతులు పూడికతీస్తామంటే అడ్డుకుంటున్న అధికారులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 6 : వందలాది ఎకరాలకు సాగునీరు, తొమ్మిది గ్రామాలకు తాగునీరందించే ప్రధాన కాలువ కాకులపాడు ఛానల్ ముళ్లపొదలతో, చెత్త చెదారంతో నిండిపూడుకుపోయింది. ప్రస్తుత తాగునీటికి కాలువ వదిలేందుకు అధికారులు సిద్ధమవుతున్న తరు ణంలో గ్రామాలకు తాగునీరందుతుందా అనేది అను మానం. దీనికి తోడు కాలువలు వదిలినా నీరు ప్రవహిం చేందుకు అస్కారంలేకుండా చెత్తతో నిండి అధ్వానంగా తయారైంది. కాకులపాడు ఛానల్ ద్వారా కానుమోలు, దంటగుంట్ల, కాకులపాడు, రామన్నగూడెం తదితర తొమ్మిది గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందుతుంది. నాలుగేళ్లుగా ప్రధాన కాలువకు ఎటువంటి మరమ్మ తులు, పూడికతీత పనులు చేయకపోవడంతో పూడుకుపోవడంతో తాగునీరు, సాగునీరందక రైతులు ఇబ్బందులు పడు తున్నారు. ప్రస్తుతం కాలువలు కట్టేయడంతో ఆయుకట్టు రైతులు ముందస్తు ప్రణాళికతో తామే సొంతంగా కాలువ పూడిక తీసుకునేందుకు కార్యాచరణ


చెత్తతో పూడుకుపోయిన కాలువ (ఇన్‌సెట్‌లో పంటకాలువ)

జలవనరుల శాఖ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నా రు. రైతులే స్వయంగా పూడిక తొలగించుకుంటా మంటే రైతుల పట్ల డీఈ కొడాలి బాబు నిందారోపణగా మేముంది ఎందుకంటూ మాట్లాడడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే మాకు ఈ దుస్థితి దాపురించిందని మండిపడుతున్నారు.

సిద్ధం చేశారు. కానీ అధికారులు మాత్రం ఇప్పుడు చేయకూడదంటూ అడ్డుతగులుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల బాధ అర్థం చేసుకుని తక్షణం కాకులపాడు ఛానల్ బాగుచేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని స్థానిక గ్రామాలకు చెందిన రైతులు లింగం నవీన్, చలసాని శ్రీనివాస్, శేఖర్, ఎలీషా, ముదిగిరి నాగేశ్వరరావు, కామినేని హరిబాబు, వెనిగళ్ల రంగారావు, తిపిర్నేని సత్యన్నారాయణ, వెలగపూడి నాసరయ్య, తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

●మారని అధికారుల తీరు
కాలువ పూడికపై గాని, రైతుల ఇబ్బందులపై గాని

ఖర్చు భరించేందుకు సిద్ధం : చలసాని
ఏలూరు కాలువకు నీరువ దలగానే కాకులపాడు ఛానల్‌కు నీరువచ్చేసేవని, ప్రస్తుతం కాలువ పూడుకుపోయి ఎటు వంటి నిర్వహణ చేయకపోవడంతో నీరు మోటార్లతో తోడాల్సివస్తోందని తనవంతుగా కాలువ బాగుకయ్యే ఖర్చు భరిస్తానని కాకులపాడుకు చెందిన రైతు చలసాని పూర్ణబ్రహ్మయ్య తెలిపారు.



ఎన్నికల నియమావళి బేఖాతరు


బండారుగూడెం సచివాలయంపై నవరత్నాల లోగో

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 6 : ఎన్నికల నియమావళి పాటించనివారిపై ఈసీ (ఎన్నికల సంఘం) కొరడా ఝులిపిస్తున్నా కొందరు సచివాలయ సిబ్బంది మాత్రం తమకు పట్టనట్టే వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బండారుగూడెంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనంపై వైసీపీ నవరత్నాల లోగో బాహాటంగా కనిపిస్తున్నా సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులకు మాత్రం కనబట్లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

యువత సేవా కార్యక్రమాలు చేపట్టాలి

విజయవాడ రూరల్, ఏప్రిల్ 6 : ప్రతీ ఒక్కరూ వారికి ఉన్న దాంట్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కలపాల అబ్రహం అన్నారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడులో శనివారం కలపాల అబ్రహం ఆర్థిక సాయంతో షేక్ ఫర్హానాకు తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కె. సందీప్‌కుమార్, ఎన్. చిన్నిబాబు, కె. భాస్కరరావు, జె. గాంధీ, ఎన్. కోటేశ్వరరావు, జె. కృష్ణ, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, ఏప్రిల్ 6 : టీడీపీ అధికారంలోకి రాగానే యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని, వైసీపీలో ఇమడలేక, అక్కడ అవమానాలు, అవహేళనలు భరించలేకే ఆ పార్టీ నాయకులు, శ్రేణులు టీడీపీలో చేరుతున్నారని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని సూరంపల్లికి చెందిన వైసీపీ కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు కొండా సీతారామయ్య, వార్డు సభ్యురాలు కొండా రమాదేవి తదితరులు శుక్రవారం రాత్రి యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువాలను కప్పి ఆహ్వానించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఈలప్రోలు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, గొట్టిపూళ్ల శ్రీనాథ్, రఘు, గుర్రం యలమంద, మండవ అన్వేష్, బెజవాడ శ్రీను, నున్న శివరాణి, ఎం.రాంబాబు, సక్కురాం, రామారావు, ఈలప్రోలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : మండలంలోని గారపాడు గ్రామ సర్పంచ్ కొడాలి సుకన్య, తండ్రి కొడాలి వీరబాబుతో కలిసి శనివారం తెలుగుదేశంపార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తన


యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో టీడీపీలో చేరిన సూరంపల్లి వైసీపీ కన్వీనర్ కొండా సీతారామయ్య


యార్లగడ్డ సమక్షంలో టీడీపీలో చేరిన గారపాడు సర్పంచ్ సుకన్య, తండ్రి వీరబాబు

క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా రానున్న సంకీర్ణ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు నెలకొల్పటం జరుగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు మారాలన్నా, గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, టీడీపీ, జనసేన, బీజేపీల సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. సర్పంచ్ సుకన్య మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేక గ్రామీణ ప్రాం తాల్లో చదువుకున్న నిరుద్యోగ యువత నానా అవస్థలు పడుతున్నారన్నారు. తాను వెబ్ డెవలపర్‌గా హైదరాబా ద్‌లో ఉద్యోగం చేస్తున్నానని, ఐటీ పరిశ్రమలను నెలకొల్పి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం చంద్రబాబునాయుడు వల్లనే సాధ్యమని నమ్మి టీడీపీలో చేరినట్లు తెలిపారు.

టీడీపీ విజయమే అందరి లక్ష్యం కావాలి

కంకిపాడు, ఏప్రిల్ 6 : టీడీపీ విజయమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని, నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని బోడె ప్రసాద్ సతీమణి హేమ అన్నారు. పెనమలూరు మండలంలోని వణుకూరులో శనివారం నిర్వహించిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడె హేమ మాట్లాడుతూ, వైసీపీ అభ్యర్థి ఎక్కడ నుంచో వచ్చాడని, గెలిచినా, ఓడినా పెనమలూరులో ఉండడని మైలవరం వెళ్లి పోతాడన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, కాసరనేని మురళి, సుంకర రమేష్, పులి విజయ్, సంగెపు రంగారావు, దండమూడి లక్ష్మీ, నరసింహారావు, బడుగు సాంబశివరావు, కుందేటి విజయ్, మహేశ్, సుధీర్, కాసరనేని రాము తదితరులు పాల్గొన్నారు. ● కంకిపాడు బచ్చుపేటలో నిర్వహిం చిన బాబూ ష్యూరిటీ -భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్‌చార్జి పులి శ్రీనివాసరావు, గోగినేని వెంకటరమణ, ఏనుగ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం విజయవంతం చేయండి..

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన అవసర ముందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకరబాబు అన్నారు. స్థానిక మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ జాతీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజాగళం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన పార్టీ నాయకులు సుదిమళ్ల రవీంద్ర, అన్నే ధనయ్య, సెంగెపు రంగారావు, మద్దాలి రామచంద్రరావు, గోపిచంద్, యలమంచిలి కిషోర్‌బాబు, కొణతం సుబ్రహ్మణ్యం, మద్దాలి సాయిబాబు, పులి శ్రీనివాసరావు, శివపార్వతి, డీఎస్ఆర్, ముప్పా రాజా, బాయిన నాగరాజు, నాగశ్రీ పాల్గొన్నారు.


వణుకూరులో ప్రచారం చేస్తున్న బోడె హేమ

ఇరువర్గాలపై కేసు నమోదు

ఉయ్యూరు, ఏప్రిల్ 6 : ఉయ్యూరు ప్రధాన సెంటర్‌లో శుక్రవారం రాత్రి ఒకరిపై ఒకరు దాడికి సంబంధించి ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ హబీబ్ బాషా తెలిపారు. వివరాల ప్రకారం.. వీరవల్లికి చెందిన విచారపు శివరామప్రసాద్ మరికొందరు కలసి కారులో చల్లపల్లి వివాహానికి హాజరయ్యేందుకు వెళుతూ ఉయ్యూరు ప్రధానసెంటర్ రింగ్ వద్ద ఓపూల కొట్టు వద్ద కారు ఆపారు. కారు తన ద్విచక్ర వాహనానికి తగిలిందని పూలకొట్టు యజమాని త్రిపురం జాలేశ్వరరావు వారితో వాగ్వావాదానికి దిగగా ఇరువురి మధ్య గొడవ జరిగింది.

గన్నవరం అభివృద్ధికి యార్లగడ్డను గెలిపించాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 6 : నియోజక వర్గంలోని యువతకు భవిష్యత్తు బాగుండాలన్నా, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే సాధ్యమని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. పెరికీడు, ఉమామహేశ్వరపురం గ్రామాల్లో టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఇంటింటికీ శంఖారావం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. యువత ఉపాధి ఉద్యోగా వకాశాలకు మల్లవల్లి మోడల్ పారిశ్రామికవాడ తిరిగి పుంజుకునేలా చేయడం, మండలంలోని సహజవనరుల దోపిడీని అరికట్టి ప్రజలకు సంక్షేమఫలాలు సకాలంలో అందేలా చేయగలిగే సత్తా చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. ఉమామహేశ్వరపురంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండపల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు, పూర్ణచంద్రరావు, కొలుసు రాంబాబు, సునీత, జనసేన నాయకులు గరికపాటి నాగు, శ్రీను, సాయి, తదితరులు పాల్గొన్నారు. పెరికీడులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, గొట్టాపు ప్రవీణ్, దుర్గారావు, పోతన సురేష్, ఆరేపల్లి సుబ్బారావు, గిరిబాబు, జనసేన వీరమహిళలు బండారు ప్రసన్న, శింగవరపు సూర్యావతి పాల్గొన్నారు.


ఉమామహేశ్వరపురంలో సాయికల్యాణి ప్రచారం

యాసిడ్ తాగి అనంతలోకాలకు..

పెనమలూరు, ఏప్రిల్ 6 : బాటిల్‌లో ఉన్న యాసిడ్‌ను కొబ్బరినీళ్లనుకొని తాగి ఆసుపత్రి పాలై చికిత్స పొందుతూ ఒక మహిళ మృతి చెందిన ఘటన తాడిగడప శ్రీనగర్ కట్టపై జరిగింది. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాలు.. శ్రీనివాసనగర్ కట్ట ప్రాంతంలో నివాసముండే కొపనాతి నాగమణి కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతోంది. గత గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో యాసిడ్ బాటిల్‌ను తీసుకొని కొబ్బరినీళ్లుగా భావించి త్రాగేసింది. మంటకు తాళలేక అరవగా చుట్టుప్రక్కలవారు, బంధువులు ఆసుపత్రిలో చేర్చారు. విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఐదుగురు విద్యార్థుల ఎంపిక

ఉయ్యూరు, ఏప్రిల్ 6 : ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాలలో శని వారం ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ పింకుమున్ టెక్నాలజీ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో ఎంఎస్సీ విద్యార్థులు 5గురు అసోసి యేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న 24 మంది విద్యార్థులు ఎంపికకు హాజరు కాగా రాతపరీక్ష, కమ్యూనికేషన్ స్కిల్స్, మౌళిక ఇంటర్వ్యూలో ప్రతిభ కనపరచిన 5గురు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీరామ్ తెలిపారు. సంస్థ సీఈవో టి నాగమల్లేశ్వరరావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక అధికారి కె సత్యనారాయణ, ఉపాధి, శిక్షణా విభాగ అధికారి నాగప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

తాగునీటి సమస్యకు కొడాలి నానీయే బాధ్యుడు

● టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము



పంపుల చెరువును పరిశీలిస్తున్న టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము

గుడివాడ : గుడివాడలో తాగునీటి కష్టాలకు ఎమ్మెల్యే కొడాలి నాని బాధ్యుడని, మూడేళ్ల క్రితం పాత చెరువుకు గండిపడితే కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఆరోపించారు. శనివారం 25వ వార్డులోని పంపుల చెరువును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి వెనిగండ్ల పరిశీలించారు. రాము మాట్లాడుతూ, పాలకుల నిర్లక్ష్యం, అధికారులు బాధ్యతారాహిత్యం కారణంగా గుడివాడ ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలిస్తే పాలకుల నిర్లక్ష్యం స్పష్టమైందన్నారు. మూడేళ్ల క్రితం పాత చెరువుకు గండిపడితే పూడ్చకుండా నిర్లక్ష్యం చే యడంతో 36 ఎకరాల చెరువు అందుబాటులో లేకుం డా పోయిందన్నారు. రిజర్వాయర్లు, సమ్మ ర్ స్టోరేజ్ ట్యాంకులు అందుబాటులో ఉన్నా తాగునీరు ఇవ్వడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారన్నారు. తాము అధికారంలోకి రాగానే పాత చెరువు గండిని పూడ్చి అందుబాటులోకి తీసుకువస్తామని వెనిగండ్ల హామి ఇచ్చారు.

జనసేన జెండా ఎగరేద్దాం : మండలి



అవనిగడ్డ, ఏప్రిల్ 6 : రాష్ట్రంలో అరాచక వైసీపీ పాలనను అంతమొందించేందుకు అందరూ కలిసిరావాలని, ఐక్యంగా పని చేసి అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగరేద్దామని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జనసేన నేతలను కోరారు. జనసేన పార్టీలో చేరి అభ్యర్థిత్వం ఖరారు అయిన తర్వాత తొలిసారిగా ఆయన నియోజకవర్గానికి చెందిన జనసైనికులతో శనివారం నేరుగా మాట్లాడారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, జనసేన, టీడీపీ, బీజేపీ కలసి కూటమిగా ఏర్పడి వైసీపీ అరాచకరాలను అణగదొక్కేందుకు కృషి చేస్తున్నాయన్నారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తాను జనసేన పార్టీలో చేరి పోటీ చేసేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. మూడేళ్లుగా జనసేన, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా చేపట్టిన ప్రజా పోరాటాల గురించి బుద్ధప్రసాద్ వివరించి ఇకపైన ఇదే స్ఫూర్తితో పోరాడాలని సూచించారు. రానున్న 36 రోజుల కాలం జనసేన పార్టీకి కీలకమని, కృష్ణాజిల్లాలో జనసేన పార్టీ పోటీ చేస్తున్న ఏకైక అవనిగడ్డలో విజయ దుందుభి మోగించేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని బుద్ధప్రసాద్ తెలిపారు.

ఏపీటీడీసీలో మాయాజాలం

● సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు ● రూ.30లక్షలకు పైగా అవినీతి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఏపీటీడీసీలో మాయాజాలం చోటు చేసుకుంది. గుజరాత్ నుంచి సెకండ్ హ్యాండ్ బోట్లు కొనుగోలు చేసి కొందరు అధికారులు అవినీతికి పాల్పడ్డారు. సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు వ్యవహారాన్ని అత్యంత రహస్యంగా ఉంచటంపై అనుమానాలు నెలకొన్నాయి. పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ప్రభుత్వ రంగ సంస్థ అయి ఉం డి కూడా గుజరాత్ నుంచి సెకండ్ హ్యాండ్ బోట్లను కొనుగోలు చేయటం చర్చనీయాంశమైంది. సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు పేరుతో భారీ ఎత్తున కొందరు అధికారులు అవినీతికి పాల్పడ్డారని విమర్శలు వచ్చాయి. ఉన్నతాధికారులు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా కొన్న సెకండ్ హ్యాండ్ బోట్లకు డబ్బులు చెల్లించేశారని తెలుస్తోంది. గుజరాత్‌లో వాడేసి మూలన పెట్టిన మూడు మీడి యం బోట్లను, రెండు సీ లైఫ్ బోట్లను కొనుగోలు చేశారు. వాటర్ స్పోర్ట్స్‌లో ఉపయోగించి పక్కన పెట్టిన బోట్లను ఏపీటీడీసీ అధికారులు కొనుగోలు చేశారు. ఒక్కో బోటు రూ. 9.50 లక్షలకు కొనుగోలు చేశారు. మూడు బోట్లను రూ. 30 లక్షల మేర వ్యయంతో కొనుగోలు చేశారు. ఓడలకు పక్కన కట్టి ఉంచే సీ లైఫ్ బోట్లను రెండింటిని కూడా తీసివేయగా వాటిని కొన్నారు. ఒక్కో బోటును రూ.1.70 లక్షల చొప్పున రూ. 3.40 లక్షలకు కొన్నారు. ఈ బోట్లను గుజరాత్ నుంచి విజయవాడకు తీసుకురావటానికి కూడా లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. ఇక్కడికి వచ్చాక పాత బోట్లు కావటంతో అంతా నోరెళ్లబెట్టారు. ఏ ప్రభుత్వం అయినా నాణ్యంగా ఉండే, దృఢమైన కొత్త బోట్లకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాంటిది ఏపీటీడీసీ అధికారులు సెకండ్ హ్యాండ్ బోట్లను కొనుగోలు చేయటమే దారుణం. ఈ వ్యవహారం మాటున భారీగా డీల్ జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. విజయవాడ వచ్చిన తర్వాత ఈ బోట్లకు పెయింటింగ్, ఇతర ఫినిషింగ్ పనులు చేపట్టారు. ఈ పేరుతో కూడా అదనంగా ఖర్చు చేశారు. జీఎస్టీ లేకుండా కొనటం అనేది అసాధ్యం. సెకండ్ హ్యాండ్ బోట్లకు జీఎస్టీ బిల్లులు ఎలా తెచ్చారన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. జీఎస్టీ బిల్లులు పెట్టారా ? పెడితే దొంగ బిల్లులు పెట్టారా ? అన్నది పరిశీలించాల్సిన విషయం. ప్రత్యక్షంగా కంపెనీల దగ్గర కొన్న బోట్లు కాదు కనుక జీఎస్టీ బిల్లులు ఏ విధంగా చూపారన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



గుజరాత్ నుంచి కొనుగోలు చేసిన సెకండ్ హ్యాండ్ బోట్లు

సెకండ్ హ్యాండ్ బోట్లను ఎక్కువ రేటు పెట్టి కొన్నారని, వాస్తవానికి ఇంతకంటే సగం ధరకే దక్షిణాది రాష్ట్రాలలో దొరుకుతాయని తెలుస్తోంది. తక్కువ రేటుకు వ చ్చే అవకాశం ఉన్నా, గుజరాత్ ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో ఎవరికీ అంతుచిక్కని రహస్యం. భవానీ ద్వీపంలో తిష్టవేసిన సంబంధిత బోటింగ్ విభాగ అధికారి కనుసన్నలలోనే వీటిని కొనుగోలు చేయటం జరిగింది. గతంలో ఈ అధికారి ఏపీటీడీసీలో పని చేసినపుడు ఎల్‌టీసీ కుంభకోణంలో విధుల నుంచి తొలగింపునకు గురయ్యారు. ఇప్పుడు అదే అధికారిని ఏపీటీడీసీ ఎండీ బోటింగ్ విభాగాధిపతిగా నియమించారు. సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు విషయంలో ఈ అధికారి అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బిల్లు చెల్లింపులు నిలిపివేసి విచారణ జరిపించాల్సిన ఉన్నతాధికారులు, గుట్టుగా బిల్లు చెల్లింపులు చేయటం వెనుక ఉన్నతాధికారుల హస్తం కూ డా ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ఏపీటీడీసీలో జరిగిన ఈ మాయామశ్చీంద్ర కొనుగోళ్లపై సమ గ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రానున్నది ప్రజాప్రభుత్వమే

● విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)



బ్యాంకు సెంటర్ వద్ద కేశినేని చిన్ని, సుజనా చౌదరిలను గజమాలతో సత్కరిస్తున్న 40వ డివిజన్ అధ్యక్షుడు పి.వి.చిన్నసుబ్బయ్య, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా

విద్యాధరపురం, ఏప్రిల్ 6 : మరో రెండు నెలల్లో ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలందరూ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించబోతున్నారని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. కూటమి పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ అలియాస్ సుజనా చౌదరితో కలిసి శనివారం భవానీపురంలోని 40వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బ్యాంకు సెంటర్ వద్ద మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్‌మీరా, డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పి.వి చిన్నసుబ్బయ్య, ఇతర నాయకులు వారికి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. దాసాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీబొమ్మ రోడ్డు, కోళ్లఫారం రోడ్డు, తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని భరోసా ఇచ్చారు. శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజాదరణ చాలా బావుందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీ-బీజేపీ-జనసేన అభ్యర్థులు గెలవబోతున్నారన్నారు. ముఖ్యంగా పశ్చి మ నియోజకవర్గంలో సుజనా చౌదరి భారీ మెజారిటీతో గెలుస్తారని చెప్పారు. తనపై కేశినేని నాని చేస్తున్న అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. విజయవాడ ఎంపీగా పదేళ్లు నాని ఉండడానికి కారణం సుజానాచౌదరి అన్నారు. కేశినేని నాని పశ్చిమ నియోజకవర్గంలో సీట్లు ఇప్పిస్తానని ఇద్దరు నాయకుల వద్ద డబ్బులు తీసుకున్నారని దీనిపై చర్చించడానికి రమ్మంటే సమాధానం చెప్పేందుకు ఇంతవరకు రాలేదన్నారు. కేశినేని నాని ఓ ఊసరవెల్లి, పెద్ద మీడియా పక్షి అని విమర్శించారు. సుజనా చౌదరి, చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్‌కల్యాణ్‌లను విమర్శించే అర్హత కేశినేని నానికి లేదన్నారు. పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పోతిన మహేష్ త్వరలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. సుజానా చౌదరి మాట్లాడుతూ తాను, కేశినేని శివనాథ్ కలిసి డబుల్ ఇంజన్ పద్ధతిలో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం సహాయంతో యువతకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏడుకొండలు, ఎన్‌టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కోగంటి రామారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ నియోజకవర్గ బీజేపీ నాయకుడు గొలగాని రవికృష్ణ, టీడీపీ నాయకులు కామాదేవరాజ్, వేమూరి మల్లికార్జునరావు, వేమూరి రమేష్ చౌదరి రామానాయుడు, మాలకొండయ్య, 40వ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే

● కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు వినతి



అభయాంజనేయస్వామి ఆలయంలో ఆముదాలవలస టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్‌తో స్థానిక నాయకులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 6 : రాష్ట్రాభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే టీడీపీ కూటమితోనే సాధ్యమని ఎన్నారై నాయకుడు వల్లభనేని గిరిబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస టీడీపీ కూటమి అభ్యర్థి కూన రవికుమార్‌ను శనివారం ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యంలతో కలిసి హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. తదనంతరం ఆయనతో పాటు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేసిన పనులను వివరిస్తూ హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ప్రజలను ఆదుకునేందుకు ఆయన చేసిన కృషి గుర్తుంచుకుని టీడీపీ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి కుర్రా నరేంద్ర, తెలుగుయువత రాష్ట్ర అధికా ప్రతినిధి కవులూరి రాజా, చంద్రమౌళి, వెనిగళ్ల జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దయారా మసీదులో ఇఫ్తార్ విందు

ఉయ్యూరు, ఏప్రిల్ 6 : పవిత్రరంజాన్ మాస ఉపవాస దీక్షలు పురస్క రించుకుని ఉయ్యూరు దయారా మసీదులో ముస్లింలకు ఖాసీమ్ ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్ ముఖ్య అతిథిగా హాజరై ఇఫ్తార్ విందు ప్రారంభించారు. సలీమ్, సత్తార్, ఖాసీమ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని సేవలందించారు.

తొలగిన వలంటీర్ల ముసుగు

కూచిపూడి, ఏప్రిల్ 6 : వలంటీర్ల ముసుగులు తొలగిపోయాయి. జగన్మోహన్‌రెడ్డికి మద్దతునిస్తున్నట్లు బాహటంగానే తేల్చి చెప్పారు. తాజాగా పెద్దముత్తేవిలో శనివారం 21 మంది వలంటీర్లు సచివాలయ కార్యదర్శి నరసింహారావుకు తమ రాజీనామా పత్రాలు అందజేశారు. కాజకు చెందిన మరో 30 మంది రాజీనామా ప్రతాలు అందించేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లగా, ఆయన అందుబాటులో లేరు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నామని, పామర్రు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్ కుమార్ విజయానికి కృషి చేస్తామని వలంటీర్లు తమ రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

తాగునీటి సమస్యకు కొడాలి నానీయే బాధ్యుడు

• టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము



పంపుల చెరువును పరిశీలిస్తున్న టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము

గుడివాడ : గుడివాడలో తాగునీటి కష్టాలకు ఎమ్మెల్యే కొడాలి నాని బాధ్యుడని, మూడేళ్ల క్రితం పాత చెరువుకు గండిపడితే కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఆరోపించారు. శనివారం 25వ వార్డులోని పంపుల చెరువును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి వెనిగండ్ల పరిశీలించారు. రాము మాట్లాడుతూ, పాలకుల నిర్లక్ష్యం, అధికారులు బాధ్యతారాహిత్యం కారణంగా గుడివాడ ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలిస్తే పాలకుల నిర్లక్ష్యం స్పష్టమైందన్నారు. మూడేళ్ల క్రితం పాత చెరువుకు గండిపడితే పూడ్చకుండా నిర్లక్ష్యం చే యడంతో 36 ఎకరాల చెరువు అందుబాటులో లేకుం డా పోయిందన్నారు. రిజర్వాయర్లు, సమ్మ ర్ స్టోరేజ్ ట్యాంకులు అందుబాటులో ఉన్నా తాగునీరు ఇవ్వడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారన్నారు. తాము అధికారంలోకి రాగానే పాత చెరువు గండిని పూడ్చి అందుబాటులోకి తీసుకువస్తామని వెనిగండ్ల హామి ఇచ్చారు.

జనసేన జెండా ఎగరేద్దాం : మండలి



అవనిగడ్డ, ఏప్రిల్ 6 : రాష్ట్రంలో అరాచక వైసీపీ పాలనను అంతమొందించేందుకు అందరూ కలిసిరావాలని, ఐక్యంగా పని చేసి అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగరేద్దామని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జనసేన నేతలను కోరారు. జనసేన పార్టీలో చేరి అభ్యర్థిత్వం ఖరారు అయిన తర్వాత తొలిసారిగా ఆయన నియోజకవర్గానికి చెందిన జనసైనికులతో శనివారం నేరుగా మాట్లాడారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, జనసేన, టీడీపీ, బీజేపీ కలసి కూటమిగా ఏర్పడి వైసీపీ అరాచకరాలను అణగదొక్కేందుకు కృషి చేస్తున్నాయన్నారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తాను జనసేన పార్టీలో చేరి పోటీ చేసేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. మూడేళ్లుగా జనసేన, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా చేపట్టిన ప్రజా పోరాటాల గురించి బుద్ధప్రసాద్ వివరించి ఇకపైన ఇదే స్ఫూర్తితో పోరాడాలని సూచించారు. రానున్న 36 రోజుల కాలం జనసేన పార్టీకి కీలకమని, కృష్ణాజిల్లాలో జనసేన పార్టీ పోటీ చేస్తున్న ఏకైక అవనిగడ్డలో విజయ దుందుభి మోగించేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని బుద్ధప్రసాద్ తెలిపారు.

ఏపీటీడీసీలో మాయాజాలం

• సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు • రూ.30లక్షలకు పైగా అవినీతి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఏపీటీడీసీలో మాయాజాలం చోటు చేసుకుంది. గుజరాత్ నుంచి సెకండ్ హ్యాండ్ బోట్లు కొనుగోలు చేసి కొందరు అధికారులు అవినీతికి పాల్పడ్డారు. సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు వ్యవహారాన్ని అత్యంత రహస్యంగా ఉంచటంపై అనుమానాలు నెలకొన్నాయి. పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ప్రభుత్వ రంగ సంస్థ అయి ఉం డి కూడా గుజరాత్ నుంచి సెకండ్ హ్యాండ్ బోట్లను కొనుగోలు చేయటం చర్చనీయాంశమైంది. సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు పేరుతో భారీ ఎత్తున కొందరు అధికారులు అవినీతికి పాల్పడ్డారని విమర్శలు వచ్చాయి. ఉన్నతాధికారులు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా కొన్న సెకండ్ హ్యాండ్ బోట్లకు డబ్బులు చెల్లించేశారని తెలుస్తోంది. గుజరాత్‌లో వాడేసి మూలన పెట్టిన మూడు మీడి యం బోట్లను, రెండు సీ లైఫ్ బోట్లను కొనుగోలు చేశారు. వాటర్ స్పోర్ట్స్‌లో ఉపయోగించి పక్కన పెట్టిన బోట్లను ఏపీటీడీసీ అధికారులు కొనుగోలు చేశారు. ఒక్కో బోటు రూ. 9.50 లక్షలకు కొనుగోలు చేశారు. మూడు బోట్లను రూ. 30 లక్షల మేర వ్యయంతో కొనుగోలు చేశారు. ఓడలకు పక్కన కట్టి ఉంచే సీ లైఫ్ బోట్లను రెండింటిని కూడా తీసివేయగా వాటిని కొన్నారు. ఒక్కో బోటును రూ.1.70 లక్షల చొప్పున రూ. 3.40 లక్షలకు కొన్నారు. ఈ బోట్లను గుజరాత్ నుంచి విజయవాడకు తీసుకురావటానికి కూడా లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. ఇక్కడికి వచ్చాక పాత బోట్లు కావటంతో అంతా నోరెళ్లబెట్టారు. ఏ ప్రభుత్వం అయినా నాణ్యంగా ఉండే, దృఢమైన కొత్త బోట్లకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాంటిది ఏపీటీడీసీ అధికారులు సెకండ్ హ్యాండ్ బోట్లను కొనుగోలు చేయటమే దారుణం. ఈ వ్యవహారం మాటున భారీగా డీల్ జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. విజయవాడ వచ్చిన తర్వాత ఈ బోట్లకు పెయింటింగ్, ఇతర ఫినిషింగ్ పనులు చేపట్టారు. ఈ పేరుతో కూడా అదనంగా ఖర్చు చేశారు. జీఎస్టీ లేకుండా కొనటం అనేది అసాధ్యం. సెకండ్ హ్యాండ్ బోట్లకు జీఎస్టీ బిల్లులు ఎలా తెచ్చారన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. జీఎస్టీ బిల్లులు పెట్టారా ? పెడితే దొంగ బిల్లులు పెట్టారా ? అన్నది పరిశీలించాల్సిన విషయం. ప్రత్యక్షంగా కంపెనీల దగ్గర కొన్న బోట్లు కాదు కనుక జీఎస్టీ బిల్లులు ఏ విధంగా చూపారన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సెకండ్ హ్యాండ్ బోట్లను ఎక్కువ రేటు పెట్టి కొన్నారని, వాస్తవానికి ఇంతకంటే సగం ధరకే దక్షిణాది రాష్ట్రాలలో దొరుకుతాయని తెలుస్తోంది. తక్కువ రేటుకు వ చ్చే అవకాశం ఉన్నా, గుజరాత్ ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో ఎవరికీ అంతుచిక్కని రహస్యం. భవానీ ద్వీపంలో తిష్టవేసిన సంబంధిత బోటింగ్ విభాగ అధికారి కనుసన్నలలోనే వీటిని కొనుగోలు చేయటం జరిగింది. గతంలో ఈ అధికారి ఏపీటీడీసీలో పని చేసినపుడు ఎల్‌టీసీ కుంభకోణంలో విధుల నుంచి తొలగింపునకు గురయ్యారు. ఇప్పుడు అదే అధికారిని ఏపీటీడీసీ ఎండీ బోటింగ్ విభాగాధిపతిగా నియమించారు. సెకండ్ హ్యాండ్ బోట్ల కొనుగోలు విషయంలో ఈ అధికారి అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బిల్లు చెల్లింపులు నిలిపివేసి విచారణ జరిపించాల్సిన ఉన్నతాధికారులు, గుట్టుగా బిల్లు చెల్లింపులు చేయటం వెనుక ఉన్నతాధికారుల హస్తం కూ డా ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ఏపీటీడీసీలో జరిగిన ఈ మాయా మశ్చీంద్ర కొనుగోళ్లపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.